www.prajasakti.com

ప్రజాశక్తి

5

గురువారం 30 నవంబర్ 2023

తిరుపతి

## వర్షం ఫిర్యాదులకు 'హెల్ప్‌లైన్'

**ప్రజాశక్తి -తిరుపతి టౌన్**

తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ నగర పరిధిలో పడుతున్న వర్షాలను దష్టిలో వుంచుకొని 0877-2256766 హెల్ప్ లైన్ ఏర్పాటు చేసినట్లు కమిషనర్ హరిత బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 29 నుండి డిసెంబర్ 3వరకు రాబోవు భారీ వర్షములు కారణంగా తిరుపతి నగరపాలక సంస్థ ముందస్తు చర్యల్లో భాగంగా కార్యాలయము నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. 24 గంటలూ లాండ్ లైన్ (0877-2256766) ద్వారా ఫిర్యాదులను స్వీకరించి ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేయనున్నారు.

## రేపు డయల్ యువర్ ఈవో

**ప్రజాశక్తి - తిరుమల**

డయల్ యువర్ ఈవో కార్యక్రమం డిసెంబరు ఒకటో తేదీ శుక్రవారం ఉదయం 9 నుండి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరగనుంది. ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలపవచ్చు. ఇందుకు భక్తులు సంప్రదించవలసిన నెంబరు 0877-2263261.

# స్వర్ణముఖి...అదే గతి..!

**వంతెన కూలి రెండేళ్లు**
**పట్టించుకోని పాలకులు**
**వాహన చోదకుల ఇక్కట్లు**

**ప్రజాశక్తి - రామచంద్రాపురం**

**తిరుపతికి కూతవేటు దూరంలో స్వర్ణముఖి నదిపై వంతెన.. రెండేళ్ల క్రితం కురిసిన భారీ వర్షాలకు ఒక్కసారిగా కుంగి కూలిపోయింది. అయితే రెండేళ్లయినా పాలకులు పట్టించుకోక పోవడంతో మూడు నియోజకవర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుంచి శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల బాధ వర్ణనాతీతం. ఎపుడూ అభివృద్ధి జపం చేసే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నియోజకవర్గంలోనిదే ఈ సమస్య.**

చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని చంద్రగిరి నియోజకవర్గానికి ఎంఎల్ఎ అభ్యర్థిగా ప్రకటించినప్పటి నుంచి అభివృద్ధి జపం చేస్తూ పాదయాత్రల పేరుతో నియోజకవర్గమంతా కలియ తిరుగుతున్నారు. ఇంటింటికీ వెళ్లి సమస్యల గురించి ఆరా తీస్తున్నారు. అయితే రెండేళ్ల క్రితం భారీ వర్షం సాక్షిగా కూలిన స్వర్ణముఖి నది వంతెన నిర్మాణం గురించి పట్టించుకోకపోవడం గమనార్హం. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఎంపిపిగానూ, తుడా ఛైర్మన్‌గానూ, ఎంఎల్ఎ అభ్యర్థిగానూ ఉన్నారు. ఆయన అనుకుంటే వంతెన నిర్మాణం నిమిషాల్లో పని. ఈ వంతెన నిర్మాణం గురించి చొరవ చూపాలని స్థానికులు కోరుతున్నారు. వంతెన కూలిన తరువాత రామచంద్రాపురం, వెదురుకుప్పం, తిరుపతి రూరల్ మండలాల ప్రజలు తిరుపతికి వెళ్లేందుకు వీలుగా స్థానికుల సహకారంతో మట్టిరోడ్డును తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్నారు. ఆర్ అండ్ బి అధికారులు ఆ మట్టిరోడ్డుపైనే తారు వేశారు. ఈ రోడ్డు కూడా ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలమయమయ్యింది. ఈ మార్గంలో ఆటోలు, కారులు, టిప్పర్లు, ద్విచక్రవాహనాలలో ప్రయాణించాలంటే ఇక్కట్లు పడుతూ ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని ప్రయాణించాల్సిన దుస్థితి. ఇకనైనా స్థానిక ప్రజాప్రతినిధి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆర్ అండ్ బి అధికారులతో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించి స్వర్ణముఖిపై వంతెన నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## వర్షపునీటితో విద్యార్థుల ఇక్కట్లు

**ప్రజాశక్తి - వరదయ్యపాలెం**

మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి మండలంలోని కడూరు తాగేది ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఇక్కట్లు పడుతున్నారు. ప్రాంగణమంతా వర్షపునీటితో నిండిపోయింది. తరగతి గదులన్నీ నీటిమయమయ్యాయి. దీంతో విద్యార్థులు కూర్చోడానికి సైతం వీల్లేకుండా ఉంది. గతంలో ఈ పాఠశాల నూతన భవనానికి నాడు-నేడు రెండో ఫేజ్‌లో అదనపు తరగతి గదులు మంజూరయ్యాయి. అయితే ప్రజాప్రతినిధుల స్వార్థం వల్ల స్థలం విషయంలో వివాదాన్ని పరిష్కరించకుండా అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని చేపట్టలేదు. దీంతో చిన్నపాటి వర్షానికే పాఠశాల భవనంలోకి వర్షపునీరు నిలిచిపోయి విద్యార్థులు బురద నీటిలోనే సాయంత్రం వరకూ ఉండాల్సిన దుస్థితి దాపురించింది. ఇకనైనా పాలకులు స్పందించి అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.

తరగతి గదిలోకి వర్షపునీరు

# ముసురు వర్షం...ముప్పతిప్పలు..!

## అధ్వానంగా గిరిజన కాలనీ రోడ్డు

**ప్రజాశక్తి -తొట్టంబేడు**

మండలంలో గిరిజన దళిత కాలనీ రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. ఈ రోడ్లను గుత్తేదారులు గుప్తనిధులుగా ఉపయోగించుకుంటున్నారు. వర్షాలు పడితే నామమాత్రంగా పనులు చేయించి పైకి కనిపించే విధంగా ఎర్రగ్రావెల్ చల్లి బిల్లులు మెక్కేస్తున్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వస్తున్నా ఇంకా కొన్ని గ్రామాలకు సిమెంట్ రోడ్డు గాని తారు రోడ్డు కానీ వేయకుండా బురద రోడ్లతోనే దర్శనం ఇస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కోట్ల రూపాయలు నిధులు విధుల చేసాం అని చెబుతున్నా తొట్టంబేడు మండలంలో మాత్రం దళిత గిరిజన గ్రామాలు చినుకు పడితే చిత్తడే అన్నట్లుగా ప్రధాన రోడ్డు మార్గాలు దర్శనమిస్తున్నాయి. తొట్టంబేడు మండలంలోని కొత్త కండ్రిగ పంచాయతీ లోని ఎస్టీ కాలనీకి వెళ్లే రోడ్డు మార్గం అధ్వానంగా ఉంది. ఈ మార్గాన వెళ్లాలంటే వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రస్తుతం ఉన్న గ్రావెల్ రోడ్డును నాలుగు నెలల క్రితమే మరమ్మతులు చేసి రోడ్డు వేశారు. ఈ రోడ్డు మార్గంలో పాదచారులు, వాహనదారులు వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ రోడ్డును బాగు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ప్రమాద ఘంటికలు

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి**

ప్రమాదకరంగా కాజ్‌వే

బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్ప పీడన ప్రభావంతో గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు తిరుపతి జిల్లా కేవిబిపురం మండలంలోని శ్రీకాళహస్తి-పిచ్చాటూరు, తొట్టంబేడు మండలంలోని శ్రీకాళహస్తి-కాళంగి ప్రధాన రహదారులపై ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. కోవనూరు, చిట్టత్తూరు, పవనవారి కండ్రిగ గ్రామాల వద్ద కాలువలు పొంగి వరద నీరు కాజే వే లపై ఉదతంగా ప్రవహిస్తోంది. దీంతో కాజ్ వే లను దాటేందుకు వాహన చోదకులు అగచాట్లు పడుతున్నారు. బుధవారం పవనవారికండ్రిగ వద్ద కాజ్ వేదాటే సాహసం చేసి ఇద్దరు గొర్రెల కాపరులు వరద నీటి ఉధతికి కొట్టుకొని పోయారు. స్థానికులు గుర్తించి వారిని ఒడ్డుకు చేర్చారు. కోడూరు కాజ్ వే, చిత్తూరు కాజ్ వేలు తుఫాన్లు వచ్చిన ప్రతిసారి వరద ఉధతికి ఉప్పొంగి ప్రవహిస్తుంటాయి. ఈ తరుణంలో కాజ్ వేలు దాటాలంటే వాహన చోదకులు సాహసం చేయాల్సి వస్తోంది. ఈ మూడు ప్రాంతాల్లో కాజ్ వే ల ఎత్తు పెంచాలంటూ ప్రజలు ఎన్నో ఏళ్లుగా మొత్తుకుంటున్నా అటు అధికారుల్లో గానీ, ఇటు పాలకుల్లో గానీ చలనం లేని పరిస్థితి. అవసరం లేని చోట కోట్లు కుమ్మరించి వంతెనలు నిర్మిస్తున్న పాలకులు అవసరం ఉన్న చోట కనీసం కాజ్ వే ల ఎత్తు పెంచేందుకు కూడా ఆలోచిస్తున్నారంటే వారి నిర్లక్ష్యం ఏపాటిదో అర్థం అవుతుంది.

# ఇసుక టిప్పర్ల నిర్వాకం

కూలిన కల్వర్టు

**కోట్లు కొట్టేశారు..కల్వర్టు కూల్చేశారు..!!**
**కాగితాల దళితవాడ వద్ద కూలిన కల్వర్టు**
**మూడు గ్రామాలకు రాకపోకలు అంతరాయం**

**ప్రజాశక్తి -తొట్టంబేడు**

ప్రకతి సంపద కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారు.. అడ్డు అదుపు లేకుండా దోచేస్తున్నారు.. అడిగే వారే లేరు.. అడ్డుపడే వారు లేరు... ఇది అన్యాయం అని అడగడానికి ధైర్యం చేసి ముందుకు వచ్చే వారు కనుమరుగయ్యారు.. వాళ్లు చెప్పిందే రేటు. వాళ్లు ఎంత చెబితే అంత కట్టి ఇసుక తీసుకురావాల్సిందే. లేదంటే పోలీసులతో బెదిరిస్తారు. తిరగబడితే కేసులు పెట్టేస్తారు. గ్రామాలకు గ్రామాలు ఇబ్బంది పడుతున్నా యథేచ్ఛగా వారి పని వారు చేసుకుని పోతున్నారు. గ్రామాల రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నా చూసి చూడనట్లు వ్యవహరించాల్సిందే. ఇసుక టిప్పర్లను ఆపే ధైర్యం చేసే వాళ్లు కనిపించరు. గత ఏడాది కాగితాల హరిజనవాడ సమీపంలోని కల్వర్టు కూలిపోయింది. అయినా పట్టించుకోలేదు. అప్పట్లో పత్రికలలో కథనాలు ప్రచరణమైతే ఉన్న బ్రిడ్జిని తీసివేసి నామమాత్రంగా పైపులు వేసి చేతులు దులుపుకున్నారు. ఇది తొట్టంబేడు మండలంలో ఇసుక రీచ్ వారి తీరు. మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు శ్రీకాళహస్తి పట్టణం నుండి పూడి, పెన్నలపాడు, కాగితాల హరిజనవాడకు వెళ్లే ప్రధాన రోడ్డు మార్గంలో ఓ కల్వర్టు ఉంది. ఈ కల్వర్టుపై యథేచ్ఛగా ఇసుక టిప్పర్లు అధిక లోడ్‌తో తిరుగుతూ ఉంటాయి. మూడు రోజులుగా వర్షాలు కురవడంతో ఆ కల్వర్టు టిప్పర్ల ధాటికి కూలిపోయింది. దీంతో మూడు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. గత ఏడాదీ ఇసుక టిప్పర్ల వల్ల ఈ కల్వర్టు కూలిపోయింది. నామ మాత్రంగా పైపులు వేసి చేతులు దులుపుకోవడంతో మళ్ళీ ఈ ప్రమాదం చోటు చేసుకున్నదని గ్రామస్తులు వాపోయారు. సంబంధిత అధికారులు స్పందించి ఈ కల్వర్టు మరమ్మత్తులు చేపట్టి గ్రామాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### పాగాలి బ్లాక్ 2కు భూమిపూజ

**ప్రజాశక్తి - తిరుపతి టౌన్**

రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు పెద్దపీట వేస్తోందని, సింగిల్‌విండో ఏర్పాటుతో పరిశ్రమలకు కావాల్సిన అనుమతులను సకాలంలో అందజేస్తూ పారిశ్రామికవేత్తలకు తోడ్పాటు ఇస్తోందని ఎంపి గురుమూర్తి అన్నారు. బుధవారం మధ్యాహ్నం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి రాష్ట్రంలోని పలు నూతన పరిశ్రమలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు వర్చువల్ విధానంలో చేపట్టారు. కలెక్టరేట్ నుంచి ఎంపి గురుమూర్తి జేసీ డికె బాలాజీతో కలిసి పాగాలి బ్లాక్ 2 భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాగాలి సర్పంచి రాజేశ్వరి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ చంద్రశేఖర్, డిప్యూటీ జెడ్ ఎం జవహర్ బాబు తదితర అధికారులు పాల్గొన్నారు.

### దొంగ ఓట్లతో ముందుకెళ్తే అపజయమే

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):**

తిరుపతి నియోజకవర్గ పరిధిలో ఎన్నడూ లేని విధంగా దొంగ ఓట్లను చేర్చి ఎన్నికల ప్రక్రియను అపహాస్యం పాలు అయ్యేలా అధికారులు వ్యవహరిస్తున్నారని, ఇలా దొంగ ఓట్లతో ముందుకెళ్తే ఘనమైన అపజయాన్ని చవిచూడక తప్పదని తిరుపతి పట్టణ టిడిపి అధ్యక్షుడు వట్టికుంట శంకరనారాయణ(చినబాబు) అన్నారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ దొంగ ఓట్లను ఓటర్ల జాబితా నుండి తొలగించాలని ఎన్నికల అధికారి హరితకు విజ్ఞప్తి చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయాన్ని నమోదు చేస్తుందని జోస్యం చెప్పారు.

### ఈ చలానాను తక్షణమే రద్దు చేయాలి

**ప్రజాశక్తి -తిరుపతి టౌన్**

ఆటో కార్మికులకు పెనుభారంగా మారిన ఈ చలానాను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కె.వేణుగోపాల్, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తంజావూరు మురళి డిమాండ్ చేశారు. డిసెంబర్ ఒకటో తేదీ శుక్రవారం ఎంబి భవన్‌లో జరిగే సిఐటియు నగర ఆటో వర్కర్స్ మహాసభలో ఆటో కార్మికుల సమస్యలపై చర్చించి కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పెట్రోల్ డీజిల్ ధరలు తగించాలని, ఈ చలానాను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆటోల నిర్వహణ విపరీతంగా పెరిగిందన్నారు. డ్యూలు కట్టలేక ఆటోలు అమ్ముకునే పరిస్థితి నెలకొందన్నారు. కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో పి.బుజ్జి, జి.వాసు, మురుగ, మణీ, రాధాక్రిష్ణ, గురుప్రసాద్ పాల్గొన్నారు.

## ఫామ్ 7 తప్పని తేలితే క్రిమినల్ కేసులు : కలెక్టర్

**ప్రజాశక్తి - తిరుపతి టౌన్**

ఓటు తొలగింపు కోసం తప్పుడు సమాచారంతో ఫారం -7 అందించిన వారిపై క్రిమినల్ చర్యలు తప్పవని కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ ఎస్ ఆర్ -2024 పై చేపడుతున్న చర్యలు జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫారమ్ -7 క్షేత్ర స్థాయి పరిశీలనలో తప్పుగా తేలిన వాటిని సంబంధిత ఆర్. ఓ. లు వెంటనే పోలీస్ శాఖకు అప్పగించాలని సూచించారు. అన్నిరకాల దరఖాస్తులు 3,52,198 అందాయని, 7,425 పరిశీలించాల్సి వుందని ఫైనల్ రోల్ ప్రకటన సమయానికి పూర్తిచేస్తామని సూచించారు. డిసెంబర్ 1 నుండి ఇవిఎం లపై అవగాహన కల్పించడానికి మొబైల్ వాహనాలు నియోజకవర్గాలలో పర్యటించ నున్నాయని తెలిపారు. బిజెపి పురుషోత్తం నాయుడు, సిపిఎం జిల్లా కార్యదర్శి వి. నాగరాజు, వై ఎస్ ఆర్ సి పి చంద్రమౌళి, డిప్యూటి కలెక్టర్ శ్రీనివాసులు, ఆర్డిఒ లు శివశంకర్ రెడ్డి, చంద్రముని, తహసిల్దార్ లు శిరీష , సుబ్రహ్మణ్యం , ఎన్నికల సెక్షన్ లక్ష్మీపతి, పవన్ పాల్గొన్నారు.

## ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి : ఎస్‌పి

**ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో**

రాబోవు ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలని ఎస్‌పి పరమేశ్వరరెడ్డి అన్నారు. నెలవారీ నేర సమీక్షా సమావేశం శుక్రవారం శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయంలోని సావేరి కాన్ఫరెన్స్ హాలులో జరిగింది. ఎస్‌పి మాట్లాడుతూ రాబోవు ఎన్నికల దృష్ట్యా ఎన్నికలను శాంతియుతంగా జరిపించేలా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రతిరోజూ తమ పరిధిలోని ఏదో ఒక గ్రామాన్ని సందర్శించి గ్రామసభలు నిర్వహించి సైబర్‌క్రైం, మహిళా సంబంధిత నేరాలు, దొంగతనాలు, గ్రూప్ తగాదాలు వంటి వాటిపై అవగాహన కల్పించి చైతన్యవంతులను చేయాలన్నారు. పెండింగ్ కేసులను సమీక్షించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని పాటించాలన్నారు. ఆన్‌లైన్ యాప్‌ల బెట్టింగ్‌లపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అదనపు ఎస్‌పిలు వెంకట్రావు, కులశేఖర్, విమలకుమారి, రాజేంద్ర, ఎస్‌బి డిఎస్‌పి గిరిధర పాల్గొన్నారు.

## రేషన్ పంపిణీ సక్రమంగా ఉండాలి

**ప్రజాశక్తి - తిరుపతి టౌన్**

ఆహార భద్రత చట్టాన్ని గౌరవిస్తూ కార్డు దారులకు రేషన్ పంపిణీ సకాలంలో జరిగేలా చూడాల్సిన బాధ్యత మనపై వుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ అరుణ్ కుమార్ ఆదేశించారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో జిల్లాలోని తహసిల్దార్లతో , పౌరసరఫరాల శాఖ అధికారులతో జెసి డి కె బాలాజీ తో కలసి సమీక్ష నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రేషన్ సకాలంలో అందించాలని, పారదర్శకత వుండాలని అన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా రేషన్ కష్టాలు చూసిన మేరకు 2020 సంవత్సరం నుండి రేషన్ పంపిణీ లబ్దిదారులకు దగ్గరగా అందాలని మొబైల్ డిస్పెన్స్ వాహనాలు ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. రానున్న డిసెంబర్ నుండి పకడ్బందీగా రేషన్ సరఫరాకు వాలంటీర్లకు ఎం డి యు వాహనాల ద్వారా పంపిణీ ప్రదేశాల వివరాలు పంపాలని , పంపిణీ రోజు తప్పనిసరిగా వాలంటీర్ దగ్గరుండి బాధ్యతగా చూడాలని అన్నారు. ప్రతి నెలా పంపిణీ 1 నుండే ప్రారంభం కావాలని, 17 నాటికి పూర్తవ్వాలన్నారు. గూడూరు ఆర్డిఒ కిరణ్ కుమార్ , పౌరసరఫరాల అధికారి రాజ రఘువీర్ , డి ఎం సివిల్ సప్లై సుమతి పాల్గొన్నారు.

## తహశీల్దార్‌పై కలెక్టర్ మండిపాటు

**ప్రజాశక్తి - ఓజిలి** ఓజిలి తహశీల్దార్ పై జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి మండిపడ్డారు. డీకేటి ,ఏక్ సాల్ పట్టాదారులను సాగు చేయనీయకుండా అడ్డుకుంటున్న రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డికి సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఫిర్యాదు చేశారు. వందవాసి నాగరాజు మాట్లాడుతూ ఓజిలి మండల పరిధిలోని మాచవరం గ్రామానికి చెందిన ఎస్సీ,ఎస్టి , బీసీలకు 1986 సంవత్సరంలో సర్వేనెంబర్ 207 లో డీకేటి సాగు పట్టాలు ఇచ్చి ఉన్నారు. అప్పటినుండి పేద రైతులు ఊట బావులు తవ్వుకుని నిమ్మ చెట్లు సాగు చేసుకుంటున్నారు. మండల పరిధిలో చాలామందికి డీకేటి పట్టాలు ఇచ్చి ఉన్నారని వాటిని వదిలేసి మాచవరం గ్రామంలో దళితులు సాగు చేసుకుంటున్న భూములను తహశీల్దార్ తన సిబ్బంది ద్వారా నిమ్మ చెట్లను ఉన్నఫలంగా తొలగించి రైతుల కష్టాన్ని మట్టిపాలు చేశారని పేర్కొన్నారు. దీంతో స్పందించిన కలెక్టర్ వెంకటరమణారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో సమావేశానికి హాజరైన సూళ్ళూరుపేట ఆర్డిఓ చంద్రమునితో మాట్లాడుతూ ఓజిలి తహశీల్దార్ పై మండిపడ్డారు. ప్రభుత్వ భూముల్లో డీకేటి పట్టాలు ఇచ్చి ఉన్న రైతులను సాగు చేయనీయకుండా అడ్డుకోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.దళితులు సాగు చేసుకుంటున్న భూములపై సూళ్ళూరుపేట ఆర్డిఓ చంద్రముని జోక్యం చేసుకొని మాచవరం భూ సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## 1-3 తేదీల్లో అఖిల భారత ఆగమ విద్వత్ సమ్మేళనం

**ప్రజాశక్తి - తిరుపతి సిటి**

టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు, భగవత్‌శాస్త్ర పాంచరాత్ర ఆగమ సంరక్షణ సభ సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబరు 1 నుండి 3వ తేదీ వరకు తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం వద్దగల ఆస్థానమండపంలో అఖిల భారత భగవత్‌శాస్త్ర పాంచరాత్ర ఆగమ విద్వత్ సమ్మేళనం జరగనుంది. ఆలయ పూజావిధులతోపాటు నాట్య, శిల్ప, వైద్య, జ్యోతిష, పలు లౌకిక విషయాలను శ్రీ పాంచరాత్ర ఆగమం తెలియజేస్తోంది. దేవాలయ నిర్మాణం, దేవాలయ పునర్నిర్మాణం ఇతర వర్తమాన, భవిష్యత్ సమస్యల పరిష్కారం కోసం శ్రీ పాంచరాత్ర ఆగమాన్ని మార్గదర్శకంగా భావించేలా చేయడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, పాండిచ్చేరి నుండి ప్రముఖ పండితులు విచ్చేసి ప్రసంగిస్తారని టీటీడీ ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రామ్ అధికారి కె.రాజగోపాల్‌రావు తెలిపారు.

## బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరపాలి: తులసీదాస్

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)**

2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కేంద్ర ఎన్నికల సంఘం ఈవీఎం బదులుగా బ్యాలెట్ బాక్స్‌లను వినియోగించాలని టిడిపి బీసీ సంఘాల నాయకుడు తులసీదాస్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తులసిదాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ఇటీవల జరిగిన శాసనమండలి ఎన్నికల్లో ఎన్నికల సంఘం బ్యాలెట్ ఓటింగ్ పెట్టడంతో రాష్ట్రంలో నిజాయితీగా పోలింగ్ జరిగిందన్నారు. ఈ ఎన్నికల్లో తెదేపా ఘనవిజయం సాధించిందన్నారు. ఇప్పటికే వైకాపా ప్రభుత్వం గంప గుత్తుగా దొంగ ఓట్లు నమోదు చేసిందన్నారు. ఈ విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం పరిగణలోకి తీసుకొని బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## కమీషన్ ఇస్తేనే పరిహారమంటున్నారు

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)**

రేణిగుంట మండలం దొడ్లమిట్ట ఇందిరానగర్ వద్ద రేణిగుంట కడప జాతీయ రహదారి విస్తరణ కోసం చేపట్టిన భూసేకరణలో చాలా అవకతవకలు జరిగాయని, కమీషన్లు ఇచ్చిన వారికే అధిక మొత్తంలో పరిహారాన్ని మంజూరు చేస్తున్నారని, కమీషన్ ఇవ్వడానికి నిరాకరించిన తమపై తప్పుడు నివేదికలు తయారుచేసి తక్కువ పరిహారాన్ని వచ్చేలా చేస్తున్నారని భూ సేకరణలో భూమిని కోల్పోయిన గీత, భాను ప్రకాష్, హైదర్ అలీ వాపోయారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో మిలటరీ వారికి ఇచ్చిన స్థలాలను కొనుక్కుని ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తున్నామని, తమ స్థలాలను ప్రభుత్వ భూములుగా భూసేకరణ సమయంలో రెవెన్యూ అధికారులు ఉద్దేశపూర్వకంగా చూపారని, ఉన్నతాధికారులు స్పందించి మళ్లీ భూసేకరణ చేసి మార్కెట్ వాల్యూ ప్రకారం స్థలాలకు విలువ కట్టి భూ పరిహారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.

## కార్మికోద్యమ నేత నండూరికి నివాళి

**ప్రజాశక్తి - తిరుపతి టౌన్**



కార్మిక ఉద్యమ పితామహుడు నండూరి ప్రసాదరావుకు సిఐటియు కార్యాలయంలో బుధవారం నివాళి అర్పించారు. కార్మిక ఉద్యమాలను ముందుండి నడిపిన నండూరి ప్రసాదరావు జీవిత విశేషాలను నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శి కందారపు మురళి,నగర ప్రధాన కార్యదర్శి కె.వేణుగోపాల్, నాయకులు మోహన్‌రావు, పి.మునిరాజా, కెఆర్ఎస్ మన్యం, దగ్గుబాటి మోహన్ నాయుడు, గంగులప్ప, రాధాక్రిష్ణ, బుజ్జి, పద్మ, ఉమ పాల్గొన్నారు.

## స్విమ్స్ ఐసిటిసికి ఎన్ఏబిఎల్ఎం(ఈఎల్)టీ అవార్డు

**ప్రజాశక్తి -తిరుపతి సిటీ** శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్ (హెచ్.ఐ.వి టెస్టింగ్ ల్యాబ్) (ఐ.సి.టి.సి) కి 'నేషనల్ అక్రిడిటేషన్ బోర్డు ఫర్ టెస్టింగ్ అండ్ క్యాలిబ్రేషన్ ల్యాబొరేటరీస్' (ఎన్.ఏ.బి.ఎల్.) క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెడికల్ (ఎంట్రీ లెవెల్) టెస్టింగ్ ల్యాబ్స్ వారు అవార్డులు ప్రకటించారు. ఈ నెల 20వ తేదీన ఆన్ లైన్ ద్వారా అవార్డును తెలియజేశారు. స్విమ్స్ ఐ.సి.టి.సి ద్వారా మెరుగైనటువంటి ప్రయోగశాల ప్రమాణాలు, పరికరాల అమరికలు, రికార్డులు, నివేదిక నిర్వహణ ఖచ్చితమైన ఫలితాలను అందిస్తున్నందుకు గాను, వాటన్నింటిని పరిగణనలోకి తీసుకొని ఈ అవార్డును ప్రకటించారు. ఈ సందర్భంగా బుధవారం ఈ అవార్డును తీసుకున్న ఐ.సి.టి.సి సిబ్బందికి స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టర్ ఆర్.వి.కుమార్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ ఆర్.ఎం. ఓ. డాక్టర్ కోటిరెడ్డి, ఐ.సి.టి.సి టెక్నికల్ ఆఫీసర్ అర్చన, కౌన్సిలర్ వేంకటేశ్వర్లు, టెక్నిషియన్ వంశీకష్ణ, ఫణీ పాల్గొన్నారు.

## కబ్జాదారులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

**ప్రజాశక్తి - బిఎన్ కండ్రిగ**

దళితుని భూమిని ఆక్రమించుకున్న కబ్జాదారులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదయ్యిందని, వెంటనే వారిని అరెస్టు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎన్.రమణయ్య డిమాండ్ చేశారు. సర్వేనంబర్ 301/8ఎలోని భూమి బుర్ర వేణు పేరుతో వన్‌బి అడంగల్‌తో సహా ఉంది. అయితే ఈ భూమి మీద కన్నేసిన పెత్తందారులు సూళ్లూరుపేటకు చెందిన వేణుగోపాల్‌శెట్టి, కుంకుంభాకు చెందిన మాజీ సర్పంచి వెంకటకృష్ణయ్య, వంకా జనార్ధన్‌తో కలిసి కబ్జా చేసే ప్రయత్నం చేశారు. సొంతదారుడైన బుర్రవేణు కుటుంబం ఆ భూమిలోకి వెళుతుంటే దూషిస్తూ దౌర్జన్యం చేయడంతో కోర్టును ఆశ్రయించి ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో కబ్జాదారులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదయ్యిందని, వెంటనే వారిని అరెస్టు చేసి బాధితునికి భూమిని అప్పగించాలని, తమ కుటుంబానికి కబ్జాదారుల నుంచి రక్షణ కల్పించాలని బుధవారం తహశీల్దార్ భార్గవిని కలిసి వేడుకున్నారు.

## ఉత్తరకాశి రెస్క్యూ ఆపరేషన్‌లో శ్రీసిటీ బి-రోలెక్స్

**ప్రజాశక్తి - వరదయ్యపాలెం**

ఉత్తరాఖండ్‌లోని సిల్క్యారీ సొరంగంలో చిక్కుకున్న 41మంది కార్మికులు మంగళవారం రాత్రి ఎట్టకేలకు సురక్షితంగా బయటపడ్డారు. 17రోజుల పాటు అవిశ్రాంతంగా సాగిన పలు సంస్థల సంయుక్త సహాయక చర్యల్లో శ్రీసిటీలోని బి-రోలెక్స్ పరిశ్రమ కీలకమైన సాంకేతిక సహకారాన్ని అందించినందుకు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి అభినందనలు తెలిపారు. డిఆర్‌డిఓ మాజీ ఛైర్మన్ డాక్టర్ సతీష్‌రెడ్డి వివిధ నిపుణుల ఏజెన్సీలను సంప్రదించగా బి-రోలెక్స్ మేనేజింగ్ డైరెక్టర్ వై.శ్రీనివాస్‌రెడ్డి ప్లాస్మా ఆధారిత కటింగ్‌ను అత్యంత ప్రభావవంతమైన పద్ధతిగా ప్రతిపాదించారు. గంటల వ్యవధిలోనే మిషన్లను సిద్ధం చేసి సంతోష్‌కుమార్, అజయ్‌షా, నాగరాజులను ఘటనా స్థలానికి పంపారు. విజయవంతంగా కట్టర్ నిపుణులు పైప్‌లైన్‌ను సిద్ధం చేసి, కొన్ని గంటల వ్యవధిలో సహాయక చర్యలకు అడ్డుపడిన యంత్రపు ముక్కలను తొలగించారు.

## విద్యార్థుల సృజనాత్మకతకు పదును పెట్టాలి: ఎంఇవో

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: పిల్లల్లో పఠనాసక్తిని పెంపొందించడానికి మాతృభాష తెలుగు కీలకమని విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా తరగతి గది బోధన చేయాలని మండల విద్యాశాఖ అధికారి మునిసుబ్ర మణ్యం అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రమణయ్య పర్యవేక్షణలో బిఎన్‌కండ్రిగ, వరదయ్య పాలెం, సత్యవేడు మండలాల ప్రాథమికోన్నత , ఉన్నత పాఠశాలల తెలుగు ఉపాధ్యాయు లకు బుధవారం ఒక రోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పటికప్పుడు మారుతున్న కాలానికి అనుగుణంగా బోధనలోనూ వినూత్న ఆలోచనలతో బోధించాలన్నారు. విషయ నిపుణులుగా యువశ్రీ మురళి వ్యవహరించగా పురుషోత్తం, మునెయ్య, అమర్ నాథ్ రెడ్డి, పల్లిపట్టు నాగరాజు, ఏడుకొండలు వారి బోధనా అనుభవాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరి, శిరోమణి, సుబ్బారావు, చెంగాలమ్మ, సరళ, తదితరులతో పాటు సిఆర్పీ ప్రసూన పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఇవో మునిసుబ్రమణ్యం

## నాడు - నేడు పనులపై శిక్షణ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోనీ జడ్పీ బాయ్స్ ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీ లకు నాడు –నేడు శిక్షణ తరగతులు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్టిక్ ప్లానింగ్ ఆఫీసర్ రామచంద్ర రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ నాడు– నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలు అంగన్‌వాడీ పాఠశాలలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. గూడూరు ప్రాజెక్టు కింద చిల్లకూరు, గూడూరు రెండు మండలాలకి కలిపి 81 కేంద్రాలకు నిధులు మంజూరు చేశారు. ఆ నిధులను మథర్స్ కమిటీ ద్వారా ఎలా అంగన్‌వాడీ కేంద్రానికి ఖర్చు పెట్టాలి? పాఠశాలలను ఎలా అభివృద్ధి చేయాలో ఏడు గురిని కమిటీ వేసుకొని ఈ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అంగన్‌వాడీ సూపరువైజర్లు , అంగన్‌వాడీ కార్యకర్త ,సచివాలయం ఇంజనీర్ అసిస్టెంట్ ,జడ్పీ స్కూల్ హెడ్మాస్టర్ , పిల్లలకు సంబంధించి ముగ్గురు తల్లులను , తీసుకుంటారని శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి ఆ కమిటీ ద్వారా ఈ కార్యక్రమాలు ముందుకు తీసుకెళతామన్నారు. ఈ కార్యక్రమంలో గూడురు సిడిపిఓ మెహబూబీ, డిస్టిక్ ఐటి రాజేష్, డబ్ల్యూ డి సి డబ్ల్యూ డిప్యూటీ షరీఫ్ , చిల్లకూరు, గూడూరు ఎంఈఓ లు, ఏఈఎస్‌హెచ్, ఎంఎస్ హెచ్‌ఎంఎస్, అసిస్టెంట్ ఇంజనీర్ , అంగన్‌వాడీ సూపరువైజరు పాల్గొన్నారు.

వేలం పాట నిర్వహిస్తున్న ఇన్‌ఛార్జి ఇవోపిఆర్‌పి జితేంద్రరెడ్డి

## నల్ల తుమ్మ చెట్లకు వేలం

ప్రజాశక్తి - గూడూరు టౌన్: గూడూరు మండలంలోని తిప్పవరప్పాడు గ్రామ పంచాయతీలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల వద్ద బుధవారం గ్రామ సర్పంచి దాసరి బేబీ రోహిణి సూచనల మేరకు ఇన్‌చార్జి ఈఓపీఆర్‌డీ జితేంద్రరెడ్డి ఆ గ్రామంలోని చెరువులో ఉన్న 2877 నల్ల తుమ్మ చెట్లను నరికి అమ్ముకునేందుకు వేలంపాట నిర్వహించగా 5 లక్షల 10 వదివేల రూపాయలకు మెట్ట రాజాకృష్ణారెడ్డి పాడారు. 2024 జూన్ నెల ఆఖరి వరకు కాల పరిమితి లోపు చెట్లు నరికి అమ్ముకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోటయ్య , సచివాలయ సిబ్బంది , గ్రామస్తులు పాల్గొన్నారు.

## భవభూతి ఉత్తర రామచరిత ధర్మవీర ప్రధానమైంది..

– ఆచార్య సూర్యనారాయణ

ప్రజాశక్తి - క్యాంపస్ : భవభూతి ఉత్తర రామచరిత ధర్మవీర ప్రధానమైందని ఆచార్య సూర్య నారాయణ అన్నారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయనశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 11గంటలకు ఆచార్య జి. సూర్యనారాయణ 'పేరుతో' ఈ ధర్మనిధి ఉపన్యాస కార్యక్రమం యస్వీయూ సెనేట్ హాల్లో నిర్వహించారు. 'సంస్కృత సాహిత్యం ఉత్తర రామ చరిత వైశిష్ట్యం' అనే అంశంపై జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆచార్యులు కొంపెల్ల రామ సూర్యనారాయణ ప్రసంగించారు. వర్సిటీ ఇన్ చార్జి వీసీ ఆచార్య జీఎం సుందరవల్లి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె తెలుగుశాఖ నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని అభినందించారు. ప్రధానవక్త, సంస్కృత విశ్వపీఠం ఆచార్యులు సూర్యనారాయణ మాట్లాడుతూ సంస్కృత భాష కంటే తెలుగు భాషలో కవిత్వం రాయడం కష్టమని, తెలుగులో కవిత్వం రాయాలంటే సంస్కృత, తెలుగు భాషల్లో పాండిత్యం వుండాలన్నారు. వేదసాహిత్యం భారతీయ సాహిత్యానికి నీటి చెలమని, పురాణ సాహిత్యం ప్రేమమయమని, కావ్యాలు రసమయమని అన్నారు. భవభూతి రాసిన ఉత్తరం రామచరితం కరుణరస భరితమైందని , 'ఏకో రసం: కరుణమేవ' అనే విధంగా కవి మలిచారన్నారు. సీతారాముల పరస్పర అనురాగాన్ని ,అరమరికలు లేని దాంపత్య జీవితాన్ని హృద్యంగా వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య ఆర్. రాజేశ్వరమ్మ, ఆచార్య శ్రీనివాసులుర్డి, ఆచార్య దామోదర నాయుడు, ఆచార్య సర్వోత్తమ రావు, డాక్టరు సునీల్, డాక్టరు ఆదిశేషయ్య, డాక్టరు అశోక్ , పరిశోధకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి -కోట : గ్రామీణ ప్రాంతాల యువతీ యువకులు 'ఆడుదాం ఆంధ్ర'ను సద్వినియోగం చేసుకోవాలని కోట ఎంపీడీవో భవాని అన్నారు. బుధవారం కోట మండలం లోని పలు పాఠశాలలో బుధవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో భవాని మాట్లాడుతూ 'ఆడుదాం ఆంధ్రా' పేరుతో యువతలో క్రీడా నైపుణ్యతను మరింత పెంపొందించే దిశగా సిఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం నిర్వహించనున్న దేశంలోనే అతిపెద్ద క్రీడా సంబరానికి నేటి నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభం అయ్యాయని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఆసక్తి ఉన్న 15ఏళ్లకు పైబడిన క్రీడాకారులంతా బుధవారం నుండి డిసెంబర్ 13 వరకు సమీపంలోని గ్రామ, వార్డు సచివాలయంలో లేదా వాలంటీర్ల ద్వారా కానీ, వెబ్‌సైట్ ద్వారాకానీ, 1902కి ఫోన్ చేసి గాని వివరాలు నమోదు చేసుకోవచ్చునన్నారు. ఈ సదవ కాశాన్ని యువత గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



సుశీలమ్మ చిత్ర పటానికి నివాలర్పిస్తున్న మంత్రి ఆర్‌కె రోజా

## సుశీలమ్మకు మంత్రి నివాళి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : స్థానిక మున్సిపాలిటీ కాపు వీధిలో కెఎంఆర్ ఇన్‌స్టిట్యూట్ ఛైర్మన్, సీనియర్ నాయకుడు కేటి ప్రసాద్ రెడ్డి తల్లి సుశీలమ్మ చిత్రపటానికి రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక, వ్యవహారాల, యువజన సర్వీసుల, క్రీడా శాఖ మంత్రి ఆర్‌కెరోజా బుధవారం పూలమాలవేసి నివాళులర్పించారు. కెటి ప్రసాద్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఆర్కే రోజా సోదరుడు రాంప్రసాద్ రెడ్డి పుత్తూరు మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ డి జయ ప్రకాష్, ఆలయ ఛైర్మన్ కొడగంటి రమేష్, న్యాయవాది రవీంద్ర, వైసిపి రాష్ట్ర వాణిజ్య సభ్యులు విఎం మహీన్, వైసిపి నాయకులు మంజు రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మళ్లీ జగన్‌ను సీఎం చేద్దాం: వైసిపి

ప్రజాశక్తి - బాలాయపల్లి : అందరికీ మంచి జరగాలంటే వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఆంధ్రరాష్ట్రానికి మళ్లీ సీఎంను చేసుకుందామని బాలాయపల్లి మండలం వైసిపి కన్వీనర్ వెందోటి కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పిగిలాం సచి

వాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే? కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందించామని తెలిపారు. అధికారులు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, పేద ప్రజల జీవితాలు బాగు పడాలన్నా ఆంధ్రప్రదేశ్ కి మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలన్నారు. అనంతరం వైసిపి జెండాను ఆవిష్కరించా రు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గూడూరు భాస్కర్ రెడ్డి, గున్నం రెడ్డి భాస్కర్ రెడ్డి, సర్వేపల్లి సురేష్, కాటూరు ప్రసాద్ రెడ్డి, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవగాహనతోనే ఎయిడ్స్ నిర్మూలన

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం విసి ఆచార్య డి భారతి

ప్రజాశక్తి - క్యాంపస్ : విస్తృత పరిశోధనల ద్వారా, సమాచార వ్యాప్తి ద్వారా ఎయిడ్స్‌కు అడ్డుకట్ట వేయవచ్చని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ భారతి అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ఎన్.ఎస్.ఎస్ యూనిట్లు3, 8, 9, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సౌజన్యంతో హెచ్ఐవి, ఎయిడ్స్‌పై బుధవారం అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ భారతి మాట్లాడుతూ విస్తృత పరిశోధనల ద్వారా, సమాచార వ్యాప్తి ద్వారా ఎయిడ్స్‌కు అడ్డుకట్ట వేయవచ్చని ఈ రెండు అంశాలలో మహిళా విశ్వవిద్యాలయం ముందంజలో ఉందన్నారు. సేవా భావాన్ని అధ్యాపకులు, విద్యార్థినులు అల వర్చుకుని సమాజాన్ని జాగరూకత చేస్తోందని తెలిపారు. అడిషనల్ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ అరుణ సులోచన మాట్లాడుతూ ప్రభుత్వం ఎయిడ్స్ నివారణకు చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. స్థానిక రుయా

ప్రసంగిస్తున్న శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయ విసి భారతి

హాస్పిటల్ టెక్నికల్ ఆఫీసర్ బాలాజీ, హెచ్ఐవి సోకే విధానం, లక్షణాలు, చికిత్స విధానం, తదితర అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ బ్యూరో కోఆర్డినేటర్ ప్రొఫెసర్ విద్యావతి, డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజర్ లలిత, కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ నీరజ, డాక్టర్ సుజాత, డాక్టర్ కిషోరి, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నాణ్యమైన వైద్యసేవలు అందించాలి

ప్రజాశక్తి– యాదమరి: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఫ్యామిలీ ఫిజిషియన్ డాక్టర్ 104 సంచార వైద్యసేవలు కార్యక్రమానికి అనూహ్య స్పందన వస్తున్నట్లు డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ పేర్కొన్నారు. యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని నారాయణరెడ్డి కండ్రిగ గ్రామంలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ ఫిజీషియన్ కార్యక్రమం జరిగిందన్నారు. వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి నెలా ప్రతి పంచాయతీలోనూ రెండుసార్లు 104 ఫ్యామిలీ డాక్టర్ ఫిజీషియన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో దీర్ఘకాలిక వ్యాధులైన అధిక రక్తపోటు, చక్కెరవ్యాధి, థైరాయిడ్ లాంటి జబ్బులకు పరీక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులను వారి గ్రామాల్లోనే ఉచితంగా అందిస్తున్నామన్నారు. సిహెచ్‌ఓ లక్ష్మీనారాయణ మాట్లా డుతూ గ్రామాల్లో 14రకాల వైద్యపరీక్షలు నిర్వహిస్తామని, అలాగే 17రకాల మందులు పంపిణీ చేస్తారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హెల్త్ సూపర్వైజర్ అనసూయమ్మ, ఎంఎల్పీహెచ్‌ఓ దుర్గా ప్రసన్న, మెయిల్ హెల్త్‌వర్కర్ సురేంద్రనాథ్ రెడ్డి మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## పంచాయతీలో ఏ సమస్య వున్నా పరిష్కరించాలి

మండల సమావేశంలో ఎంపిడివో ఆదేశం

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని 46 పంచాయతీల్లో ఏ సమస్య వున్నా వెంటనే పరిష్కరించాలని ఎంపీడీవో పటాన్ రఫీ ఖాన్ అధికారులను ఆదేశించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో పటాన్ రఫీ ఖాన్ అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బొక్కంపాలెం ఎంపీటీసీ గోవింద్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ మండలంలో ఉన్న 46 పంచాయతీల్లో ఏ పంచాయతీలో ఎలాంటి సమస్య ఉన్నా వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. మండలంలో వర్షాల కారణంగా మురుగునీరు నిల్వచేరి దోమలు ఉత్పత్తి చెంది గ్రామ ప్రజలు రోగాల బారిన పడకుండా అధికారులు పారిశుద్య పనులపై దృష్టి పెట్టాలన్నారు. రవి సీజన్ ప్రారంభం కావడంతో జల వనరుల శాఖ అధికారులు రైతులకు ఎక్కడా ఎలాంటి సమస్య తలెత్తకుండా చెరువుల నుంచి నీరు వెళ్లే తూములు, కల్వర్టు పనులు త్వరిత గతిన చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, మండల నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడివో పటాన్ రఫీఖాన్

వరద ప్రవాహంలో చిక్కుకున్న వారిని

## రక్షించిన పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది

ప్రజాశక్తి -తొట్టంబేడు: గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా మండలంలో చిన్నపాటి వాగులు వంకలు ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం నుంచి ఎడతెరిపిలేని వర్షం పడడంతో పాటు మండలంలో ఉన్న కారాకొల్లు వాగు ఉధృతి పెరగడంతో రాకపోకలు స్తంభించాయి. అయితే గ్రామానికి చెందిన చిన్న బత్తయ్య నాయుడు(53) సతీమణి నాగరత్నమ్మ(45)లు తిరువన్నామలై నుంచి తిరిగి గ్రామానికి చేరుకునే ప్రయత్నంలో భాగంగా వాగు నీటిలో ఉధృతి ఎక్కువగా కావడంతో వాగులోనే చిక్కుకుపోయారు. వరద ప్రవాహం ఎక్కువ కావడంతో పక్కనే ఉన్న ఓ విద్యుత్ స్తంభాన్ని పట్టుకొని సాయం కోసం నిరీక్షించారు. దీంతో స్థానికులు తహశీల్దార్ కు సమాచారం అందించగా ఆయన వెంటనే తొట్టంబేడు ఎస్సై రాఘవేంద్ర ,అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు .దీంతో హుటాహుటిన కారాకొల్లు వాగు వద్దకు చేరుకుని వాగులో చిక్కుకున్న వారికి లైఫ్ జాకెట్లు అందించి తాళ్ల సాయంతో అతి కష్టం పైన బయటకు తీసుకువచ్చారు. దీంతో తమ ప్రాణాలను కాపాడిన తొట్టంబేడు ఎస్సై రాఘవేంద్ర ,పోలీస్ సిబ్బందికి ఇంచార్జి అగ్నిమాపక అగ్నిమాపక అధికారి నాగార్జున రెడ్డి సిబ్బందికి వారు ధన్యవాదాలు తెలిపారు.

## నేడు చంద్రబాబు తిరుమల పర్యటన

ప్రజాశక్తి - తిరుపతి: టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 30వ తేదీ గురువారం తిరుమలలో శ్రీవారి దర్శనం కోసం వస్తున్నారని మధ్యాహ్నం 2.25 గంటలకు హైదరాబాద్‌లో బయలుదేరి మధ్యాహ్నం 3.50 గంటలకు ప్రత్యేక విమానంలో తిరుపతి చేరుకోనున్నారని తిరుపతి తుడా మాజీ చైర్మన్ నరసింహ యాదవ్ తెలిపారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ సాయంత్రం 5 గంటలకు తిరుమల చేరుకుని అతిథి గృహంలో చంద్రబాబు బస చేస్తారు. శు క్రవారం ఉదయం చంద్రబాబు శ్రీవారిని దర్శించుకుంటారని తెలిపారు.



దళిత రైతుల భూ సమస్యల పరిష్కార సభలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

## దళిత రైతుల భూ సమస్యలకు సత్వర పరిష్కారం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గూడూరు రూరల్ :దళిత రైతుల భూ సమస్యలకు సత్వర పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే, వరప్రసాదరావు పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోనీ సబ్ కలెక్టర్ కార్యాలయం లో జిల్లా రెవెన్యూ అధికారి ఆధ్వర్యం లో బుధవారం అసైన్ మెంట్ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు , ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి , ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ లు పాల్గొన్నారు .గూడూరు రూరల్ మండలం గొల్లపల్లి, తిరువెంగళయపల్లి, చిల్లకూరు మండలం ఎన్ . అర్ పల్లి ,రెట్టపల్లి గ్రామాల్లోని ,దళిత రైతుల భూ సమస్యల పై ఉన్నత అధికారులతో చర్చించారు. అదేవిధంగా నియోజకవర్గంలోని రైతుల సమస్యల పై సమీక్షించారు.

## చంద్రబాబుకు ఘన స్వాగతం పలకాలి: టిడిపి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నేడు తిరుమల పర్యటనలో భాగంగ నేడు మధ్యాహ్నం విచ్చేయనున్నారని పార్టీ మండల టిడిపి నాయకులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వాగతం పలకాలని పట్టణ టిడిపి అధ్యక్షులు జి.జీవరత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.ధనపాల్ కోరారు. గురువారం మధ్యాహ్నం 2.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి నారా చంద్రబాబు నాయుడు వస్తున్నారని బెయిల్ పై బయట వచ్చిన తర్వాత మొదటిసారి తిరుమల పర్యటనకు విచ్చేసి శ్రీవెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకుంటున్నారు. ఘనస్వాగతం పలకడానికి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఇన్చార్జ్ గాలి భాను ప్రకాష్ తెలిపారు.

## మృతుల కుటుంబాలకు సిపాయి 'భరోసా'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇటీవల మృతి చెందిన పలువురు వన్నె రెడ్ల కుటుంబాలకు ఎమ్మెల్సీ, రష్ అది నేత డాక్టర్ సిపాయి సుబ్ర మణ్యం అండ గా నిల బడ్డారు. వారి కుటుంబాలకు నెలకు సరిపడా ఇంటి సరుకులు అందజేసి భరోసాగా నిలిచా రు. శ్రీకాళహస్తి మండలం లోని టీఎంవీ కండ్రిగకు చెందిన వరదారెడ్డి, తొట్టంబేడు మండలం జ్ఞానామకండ్రిగ చెందిన కామాక్షమ్మ ఇటీవల మృతి చెందారు. బుధవారం నిర్వహించిన వీరిద్దరి కర్మ క్రియలు హాజరైన ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం మృతుల కుటుంబాలను పరామర్శించారు. నెలకు సరిపడ 41 రకాల నిత్యావసర సరుకులు అందించారు. వన్నె కుల క్షత్రియ సామాజికవర్గ నేతగా తను ఎప్పుడూ పేదలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గురవారెడ్డి, బత్తిరెడ్డి, భరత్ రెడ్డి, రత్నం రెడ్డి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందిస్తున్న ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

## రేపు 'దళిత శంఖారావం

మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

ప్రజాశక్తి - గూడూరు రూరల్ : రాష్ట్రంలో దళితులపై జరుగు తు న్న దాడులకు నిరసనగా డిసెంబర్ 1వ తేదీ టీడీపి అధ్వర్యంలో నిర్వహిస్తున్న దళిత శంఖా రావంని జ యప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పిలుపు నిచ్చారు. గూడూరు పట్టణంలోని టీడీపి కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. దళితు లకు మేనమామ అని చెప్పుకొని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి దళితులపై దాడులు జరుగుతుంటే చూస్తూ కాపాడకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇకనైనా వైసీపీ ప్రభుత్వం దళితులకు రక్షణ కల్పించాలని కోరారు. విజయవాడలో నిర్వహించే దళిత శంఖారావం కు గూడూరు నియోజకవర్గం నుండి దళితులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు జెన్ని రమణయ్య నియోజకవర్గం ఎస్సీ నాయకులు యేసుపోగు పెంచలయ్య, నియోజకవర్గం నాయకులు డాక్టర్ శ్రీపతి బాబు, కోటేశ్వరరావు, ఇజ్రాయేలు కుమార్, నాయకులు పాల్గొన్నారు.

తిరుమల పర్యటనలో ప్రధాని మోదీతో ఫుడ్ సేఫ్టీ అధికారి నీరజ

## ప్రధాని నరేంద్ర మోడీతో ఫుడ్ సేఫ్టీ అధికారి నీరజ

ప్రజాశక్తి -కోట :ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం ఉదయం తిరుమల పర్యటన సందర్భంగా వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే ప్రధాని నరేంద్రమోడీ తిరుమలలో పర్యటించి నంత వరకు ఏదైనా ఆహారం తీసుకోవాలంటే ముందు ఫుడ్ అధికారులు పర్యవేక్షణలో తీసుకున్నట్లు సమాచారం. ఈ మేరకు నెల్లూరు జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి దుడ్డు నీరజ తో పాటు పలు జిల్లాలు నుండి హాజరైనవారు నరేంద్రమోడీని మర్యాద పూర్వకంగా కలిశారు. అంతే కాకుండా ఈ సందర్భంగా వారు ప్రధాని నరేంద్ర మోడీ తో ఫుడ్ సేఫ్టీ అధికారులు కలిసి ఫొటో తీసుకున్నారు.

## ఆకర్షణీయమైనవి ప్లాటినం ఆభరణాలు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ : ఈ శీతాకాలంలో వివాహాల కోసం ప్రత్యేక సేకరణతో, ఆకర్షణీయమైన ప్లాటినం ఆభరణాలు అందుబాటులో ఉంచామని ప్లాటినంఆభరణాల వ్యాపార సంస్థల పిఆర్‌ఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ అద్భుతమైన ప్లాటినమ్ బ్యాండ్‌లతో ఒకరికి ఒకరు సపోర్ట్ గా ఉండవచ్చు. జ్ఞాపకాలను పదిలపర్చుకోవచ్చు. అరుదైన ప్రేమను ప్లాటినమ్ తో మరింత బలపర్చుకోవచ్చు. నక్షత్రాల నుంచి పుట్టిన ప్లాటినం రెండు బిలియన్ సంవత్సరాల క్రితం ఉల్క క్రాష్ ద్వారా భూమిపైకి వచ్చింది. ఈ విలువైన లోహం ప్రపంచవ్యాప్తంగా కొన్ని ప్రదేశాలలో మాత్రమే ఉంది. ఇది బంగారం కంటే 30 రెట్లు అధికం అన్నారు. ఇది అద్భుత సమయాలలో మరింత ఆకర్షణ పెంచుతుంది. ప్లాటినం సహజసిద్ధమైన నాణ్యతను కలిగి ఉంటుంది. ఇది వజ్రాలు, ఇతర విలువైన రాళ్లతో ఉంటుంది. దాని సహజమైన తెలుపుతో ప్రకాశి స్తుంది. 95 శాతం స్వచ్ఛమైన, అరుదైన ప్లాటినమ్‌లో వేసిన ప్లాటినం లవ్ బ్యాండ్‌లు ప్రేమకు చిహ్నం. ఒకరి వ్యక్తిత్వాన్ని మరొకరు గౌరవించు కోవడం, ఒకరి విజయాలలో సంతో షించడం, బాధ్యతలను సమానంగా పంచుకోవడం చాలా ముఖ్యం. రిలేషన్ షిప్ ఎప్పుడూ ప్రత్యేక మైనదే. ప్రత్యేక క్షణాలను, వార్షి కోత్సవాలను ప్రత్యేకంగా జరుపు కోవాలి. రిలేషన్ షిప్ ప్రయాణంలో ప్రతి మైలు రాయి విలువైనది, ప్రతిష్టాత్మకమైనది. సంవత్సరం ఎండ్ అవుతున్నప్పుడు ఈ బంధాన్ని మరింత బలపర్చుకోవాలి. అందుకు ప్లాటినం లవ్ బ్యాండ్‌ల తాజా సేకరణ ఎంచుకోవాలని సూచించారు. ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జగనన్న పాలనలోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు

## గడప గడపకు మన ప్రభుత్వంలో మంత్రి ఆర్‌కెరోజా

ప్రజాశక్తి- పుత్తూరు టౌన్: రాష్టంలో జగనన్న ప్రభుత్వంలోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడా శాఖ మంత్రి ఆర్‌కెరోజా అన్నారు. వడమాలపేట మండలం పూడి గ్రామ సచివాలయం పరిధిలో కాయం, కాయంపేటలో గడప గడపకు మన ప్రభుత్వంను బుధవారం మంత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజలకు లబ్ధి చేకూర్చాలనే లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని వివరించారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికీ ఎలాంటి సిఫారసు లేకుండా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ సందర్భంగా సచివాలయం పరిధిలో ప్రతి ఇంటికి వెళ్లి స్థానికులను ఆప్యాయం... పలకరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్దిని, పథకాల అమలులో ఎలాంటి లోటుపాట్లు లేక అందుతున్నాయా?' అని అడిగి తెలుసుకున్నారు. స్థానికుల సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు తెలుసుకొని సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వడమాలపేట ఎంపీపీ విజయలక్ష్మి, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయం కన్వీనర్, మండల కన్వీనర్, స్టేట్ డైరెక్టర్లు, ఆలయ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, కో ఆప్షన్ సభ్యులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

ఇంటింటికీ కరపత్రాలతో ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి రోజా

బుచ్చినాయుడుకండ్రిగ: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనలోనే బడుగు బలహీనవర్గాలకు సంక్షేమ పథకాల అందుతున్నాయని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. వైసిపి మండల కన్వీనర్ ఆరన్న విద్యానాథరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం 'ఆంధ్రప్రదేశ్ కి జగనే మళ్లీ ఎందుకు కావాలి?' కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, మండల ఎంపీపీ సుబ్బలక్ష్మి హాజర య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బడుగు బలహీనవర్గాలకు సంక్షేమ పథకాల ద్వారా ప్రతి పేదవాడికి అందిస్తున్నారని గతంలోలా దళారీ వ్యవస్థ లేదని పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిమూలం కొంతమందికి ఇంటి పట్టాలు, శాశ్వత భూచట్ట పట్టాలు అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ రెడ్డి, మని నాయుడు, గురవయ్య, అజయ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి. ఎంపీడీవో డివి నరసింహారావు, త్రివిక్రమ రావు, వైసిపి నాయకులు, గ్రామ సర్పంచులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగలో

# వైద్యాధికారులు నిత్యం అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి- కార్వేటినగరం: వైద్యాధికారులు నిత్యం రోగులకు అందుబాటులో ఉండాలని సీహెచ్సీ అభివృద్ధి కమిటీ వైస్‌చైర్మన్ ఆర్. బాలాజీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సీహెచ్సీని ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం వైద్యాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం ఆయన మాట్లాడుతూ రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి 50 పడకల ఆస్పత్రిని తీసుకొచ్చారని, అలాంటి సీహెచ్‌సిలో రోగులకు సరైన వైద్యసేవలు అందడం లేదని విమర్శలు వస్తున్నాయని చెప్పారు. అలాంటివి పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు. రాత్రి పూట కూడా సిబ్బందితో పాటు ఒక వైద్యాధికారి తప్పక అందుబాటులో ఉండాలని ఆదే శించారు. అలా కాకుండా రోగులు ఇబ్బందులు పడు తున్నట్లు సమాచారం అందినా వెంటనే జిల్లా అధికారుల దష్టికి తీసుకెళ్లి కఠినచర్యలు తీసుకోవాల్సి ఉంటుం దన్నారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


**NOTICE**
**IN THE COURT OF THE HON'BLE 2ND ADDL. SENIOR CIVIL JUDGE :: GUNTUR**
**E.P.No.272/2018 in O.S.No.443/2013**
Between:
**Damarla Vasantha Rao** ...D.H.R.
AND
**Komarapuri Gangachalam & Others** ...J.D.R.'s
To,
**J.D.R. No-3**: Komarapuri Sivasankar, S/o. Gangachalam, Protocal Assistant, Reliance Guest house, Tirumala Tirupathi, Chittor Dt.
పై నెంబరు E.P.లో 3వ జె.డి.ఆర్. అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా SALE నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా సదరు ఆర్డరు ప్రకారము మీరు **ది.11-12-2023 ఉ.గం. 10.30 ని.లకు** పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేట్ ద్వారా గాని, హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచు కొనవలయును. లేని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం)
వాయిదా తేది: 11-12-2023
**జి.వి.రమణ**, బి.హెచ్.ఎల్., బి.ఎల్.,
అడ్వకేట్, గుంటూరు. సెల్: 9848231931



**IN THE COURT OF THE ADDL SENIOR CIVIL JUDGE TIRUPATI**
**I.A. NO. 216 / 2022, I.P. NO. 11 / 2014**
G. Jayalakshmi & another ....Petitioners
Vs
K. Anitha & others .....Respondents
**I.A NOTICE TO RESPONDENTS NO. 12, 14,**
**R12.** A. రమారెడ్డి, S/o A. భాస్కర్ రెడ్డి, మర్రిమంద గ్రామం, ఏర్పేడు మండలం, తిరుపతి జిల్లా.
**R14.** N. చంద్రమౌళి రెడ్డి, S/o A. రాధాక్రిష్ణా రెడ్డి, కొత్త కాల్వ గ్రామం, ఏర్పేడు మండలం, తిరుపతి జిల్లా.
పై కనిన కేసులో కోర్టు వారు మీ హాజరు నిమిత్తం వాయిదాను 4-12-2023 తేదికి వేసివున్నారు. కావున మీరు స్వయముగా గాని లేక వకీలు ద్వారా గాని పై కనిన తేదిన ఉదయం 10.30 గం॥లకు కోర్టు ముందు హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడలని పై కేసును కోర్టు వారు మీ పరోక్షములో తీర్మానించబడునని తెలియ జేయడమైనది.
ఇట్లు,
**యన్. పద్మనాభం, బి.ఏ., బి.ఎల్.,**
**న్యాయవాది, తిరుపతి.**



**IN THE COURT OF THE ADDL SENIOR CIVIL JUDGE TIRUPATI**
**I.A. NO. 148 / 2022, I.P. NO. 11 / 2014**
G. Jayalakshmi & another ....Petitioners
Vs
K. Anitha & others .....Respondents
**I.A NOTICE TO RESPONDENTS NO. 12, 14, 26, 27 & 28**
**R12.** A. రమారెడ్డి, S/o A. భాస్కర్ రెడ్డి, మర్రిమంద గ్రామం, ఏర్పేడు మండలం, తిరుపతి జిల్లా.
**R14.** N. చంద్రమౌళి రెడ్డి, S/o A. రాధాక్రిష్ణా రెడ్డి, కొత్త కాల్వ గ్రామం, ఏర్పేడు మండలం, తిరుపతి జిల్లా.
**R26.** K. సుబ్రమణ్యం రెడ్డి, S/o K. బాలచంద్రా రెడ్డి, తండ్లం గ్రామం, రేణిగుంట మండలం, ఏర్పేడు మండలం, తిరుపతి జిల్లా.
**R27.** T. అనిత, W/o T. వేణుగోపాల్ రెడ్డి, కొత్త కాల్వ గ్రామం, ఏర్పేడు మండలం, తిరుపతి జిల్లా
**R28.** M. సుబ్రమణ్యం రెడ్డి, S/o T. చక్రపాణి, కొత్త కాల్వ గ్రామం, ఏర్పేడు మండలం, తిరుపతి జిల్లా
పై కనిన కేసులో కోర్టు వారు మీ హాజరు నిమిత్తమై వాయిదాను 4-12-2023 తేదికి వేసివున్నారు. కావున మీరు స్వయముగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టు ముందు ఉదయం 10.30 గం॥లకు హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల పై కేసును కోర్టు వారు మీ పరోక్షములో తీర్మానించబడునని తెలియజేయడమైనది.
ఇట్లు,
**యన్. పద్మనాభం, బి.ఏ., బి.ఎల్.,**
**న్యాయవాది, తిరుపతి.**



**In the Court of The V Additional District Judge: Tirupati**
**I.A.No.138/2020, O.S.No.312/2018**
B.Subhash Chand Jain and another ...petitoners/Plaintiffs
Vs
M.Siddaiah (died) and others ...Respondents/Defendants
**NOTICE TO RESPONDENTS NO.3 TO 5**
R3) M.Neelavathi Wife of late M.Siddaiah,
R4) M.Sridhar Babu son of late M.Siddaiah
R5) M.Manjula wife of K.Sreenivasulu,
Nos3 to 5 are residing at 19-12-655, Bairagipatteda, Tirupati Town & Urban Mandal, Chittoor District, Presently residing at C/o Manjula, D.No.6-26, 2nd Floor, Near Kesavayanagunta water tank, Sainagar, Tirupati.
Please take Notice that the petitioners have filed the above petition under order 1 Rule 10 and Section 151 of CPC R/w Rule 28 of CRP, in the above I.A.No.138 of 2020 and the Same is posted to 19.12.2023 for your appearance either in person or through your advocate, failing which the matter will be decided exparte.
**(By the order of the court)**
**Hearing Date: 19.12.2023 at 10.30 AM**
**GALI SREENIVASULU**
Advocate for petitioners, Tirupati



**In The Court of The IV Additional District Judge: Tirupati**
**E.P.No.122/2022, ARC No: 561/2021**
M/s Shriram City Union Finance Limited, Puttur Branch, Rep. by its GPA holder ...Decree Holder
Vs
Sri Venkatesh Sarees prop Venkatesh & Others ...Judgment Debtors
**ORDER 21 RULE 54(1) NOTICE TO J.Dr NO.3**
JDR3) J.Sridevi @ A.Sridevi W/o J.Venkatesh, Hindu aged about 37 years residing at D.No.10-33A, Ramanaidu Colony, Puttur, Chittoor Dist.,
Whereas the decree holder has filed the above E.P. against you for realization of Award amount by way of attachment of immovable property. The above E.P. is posted to 06.12.2023 for your appearance, hence you may appear before the aforesaid Court on the above said date at 10.30 A.M., either in person or through an advocate and file your objection. if you fail to do so, the matter will be decided exparte.
**G.V.SUBBAIAH**
Advocate for D.Hr., Tirupati